RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 221

సోమవారం, జులై 27, 2026, పేజీలు - 4 వెల : 2/-

**మంచిమాట**

ప్రేమ ఉంటే మౌనం కూడా అర్థమవుతుంది. అది లేకపోతే ప్రతి మాటా అపార్థమే అవుతుంది.

## ప్రతిపక్షాలు చెప్పింది వినడం అలవాటు చేసుకోవాలి

# పీఎంకు సీఎం రేవంత్ సూచన





**హైదరాబాద్, జులై 26:** దేశంలో ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా పోరాటం మొదలైందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దేశం మారుతోంది.. ప్రతిపక్షాలు చెప్పింది వినడం కూడా అలవాటు చేసుకోవాలని ప్రధాని మోదీకి ఆయన హితవు పలికారు. ఆదివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నిన్న ఢిల్లీలో నరేంద్ర మోదీ, భారత ప్రభుత్వం ఓడిపోయిందని చెప్పారు. ప్రధాని మోదీకి ఈ ఓటమి మొదటిది కాదని.. రెండోదని గుర్తు చేశారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌కు తాకట్టుపెట్టే నల్ల చట్టాలు తెచ్చే ప్రయత్నం మోదీ చేశారని విమర్శించారు.ఈ చట్టాలు వాపస్ తీసుకుని రైతులకు క్షమాపణ చెప్పాలని గతంలో రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని అన్నారు. రైతుల పోరాటంతో ఆ నల్ల చట్టాలను వెనక్కి తీసుకుని రైతులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పారని గుర్తు చేశారు. ఇలా ప్రధాని మోదీని రైతులు మొదటిసారి ఓడించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ కొంచెమైనా గుణపాఠం నేర్చుకుని ఉంటారని తామంతా భావించామని అన్నారు. తద్వారా పార్లమెంట్‌లో చర్చకు ప్రతిపక్షాలకు అవకాశం ఇస్తారని అనుకున్నామన్నారు.సీబీఎస్ఈ నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్రం విఫలమైందని తెలంగాణ సీఎం విమర్శించారు. ఈ అంశంలో విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని.. పేపర్ లీక్ దోషులను జైలుకు పంపాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కోరితే వినలేదని తెలిపారు. దీనిపై ప్రశ్నిస్తే సీబీఐ, ఈడీ చేత బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ దేశ యువత తమ సత్తా చూపించారని హర్షం వ్యక్తం చేశారు. దీంతో ప్రధాని మోదీని వారు ఓడించారని వివరించారు.

యువ శక్తి దెబ్బకు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. దీంతో ఆయన రాజీనామా డిమాండ్ నెరవేరిందని తెలిపారు. కానీ మూడు డిమాండ్లు ఇంకా మిగిలే ఉన్నాయని గుర్తు చేశారు. యువత లేకుండా మీరు చెప్పే సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ సాధ్యం కాదని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో యువకుల ప్రాధాన్యం ఎందుకు లేదని ఈ సందర్భంగా ప్రధాని మోదీని ఆయన సూటిగా ప్రశ్నించారు.యువకులు సడక్ వదిలి, సంసద్ (పార్లమెంట్)కు రావాల్సిన అవసరం ఉందని అన్నారు.

## మరో వీడియో రిలీజ్ చేసిన ప్రధాని మోదీ..

### పరీక్షల సంస్కరణలపై కీలక నిర్ణయం



**ఢిల్లీ:**దేశంలో పరీక్షల నిర్వహణ వ్యవస్థను పారదర్శకంగా మార్చేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా మరో వీడియో రిలీజ్ చేశారు. పరీక్షా విధానంలో సంస్కరణలపై సిఫార్సులకు నందన్ నిలేకని నేతృత్వంలో హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు అందులో ప్రకటించారు.సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన వీడియో సందేశంలో ప్రధాని మాట్లాడుతూ.. దేశంలో పరీక్షల విధానాన్ని ఎలా మెరుగుపరచాలనే అంశంపై ఈ టాస్క్‌ఫోర్స్ సమగ్ర అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తుందని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా భవిష్యత్‌లో నిర్వహించే పరీక్షలు పూర్తిగా విశ్వసనీయంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు కీలక చర్యలు చేపట్టిందని ప్రధాని పేర్కొన్నారు. 'విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడిన వారు ప్రస్తుతం జైలులో ఉన్నారు. ఇలాంటి కేసుల విచారణను వేగవంతం చేసేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేశాం. అలాగే ప్రశ్న పత్రాల లీకేజీని అరికట్టేందుకు కఠినమైన చట్టం తీసుకురాబోతున్నాం. ఈ కొత్త చట్టాన్ని సోమవారం పార్లమెంట్‌లో ప్రవేశపెడతాం' అని మోదీ వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో జరిగే

# మోసాలపై జాగ్రత్త

: సీపీ సజ్జనార్



**హైదరాబాద్, జులై 26:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ముందస్తు డిపాజిట్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను లక్ష్యంగా చేసుకునే అవకాశముందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. రూ.10 వేల ఈఎండీ చెల్లిస్తే ఇల్లు మంజూరు చేస్తామని, ప్రభుత్వం తరఫున మాట్లాడుతున్నామని చెబుతూ వచ్చే ఫోన్ కాల్స్‌ను ఏమాత్రం నమ్మొద్దని సూచించారు. "ఈ రోజే చివరి తేదీ", "వెంటనే డబ్బులు చెల్లించకపోతే అవకాశం కోల్పోతారు" అంటూ భయపెట్టి డబ్బులు వసూలు చేసే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మోసగాళ్లు డబ్బులు దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని అప్రమత్తం చేశారు.మోసపోతే.. వెంటనే 1930కు ఫోన్ చేయండి..వాట్సాప్ ద్వారా వచ్చే అపరిచిత లింకులు, ఫైళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయొద్దని సీపీ సూచించారు. ప్రభుత్వ పోర్టల్ల పేరుతో నకిలీ వెబ్‌సైట్లు రూపొందించి ప్రజల వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను సేకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.

## తెలంగాణ అభివృద్ధిలో గేమ్ చేంజర్

# కాబోతున్న బుల్లెట్ ట్రైన్లు

: కిషన్ రెడ్డి



**సిద్ధిపేట, జులై 26:** దేశంలో ఏడు బుల్లెట్ ట్రైన్లలో మూడు తెలంగాణకు రాబోతున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ బుల్లెట్ ట్రైన్ల ద్వారా రూ.5 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో ఈ మూడు బుల్లెట్ ట్రైన్లు గేమ్ చెంజర్ కాబోతున్నాయని వివరించారు. ఆదివారం సిద్ధిపేట జిల్లాలోని కొమురవెల్లి రైల్వేస్టేషన్‌ను పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ట్రిపుల్ ఆర్‌కు సంబంధించి త్వరలోనే ప్రధాని మోదీ శుభవార్త చెబుతారని చెప్పారు.2047 నాటికి దేశం 5 ట్రిలియన్ ఎకానమీగా అభివృద్ధి చెందాలనేదే ప్రధాని మోదీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. 2047 వరకు అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించడమే లక్ష్యంగా కేంద్రం పని చేస్తుందని వివరించారు. ప్రయాణికుల రద్దీ సమయాల్లో ఇక్కడి నుంచి అదనపు రైళ్లు నడుపుతామని అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ఘట్టం అని అభివర్ణించారు. రెండేళ్లలో ఈ స్టేషన్ నిర్మించి స్వామి వారి సన్నిధిలో భక్తులకు అంకితం చేస్తున్నామని తెలిపారు.

హైదరాబాద్ నుంచి కేవలం రూ.20తో ఇక్కడికి రావచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ప్రస్తుతం రైళ్లు డీజిల్‌తో నడుస్తున్నాయని తెలిపారు. త్వరలో ఈ లైన్‌ను రూ.300 కోట్లతో విద్యుద్దీకరిస్తామని ప్రకటించారు. ఈ రైల్వేస్టేషన్ నుంచి దేవాలయం వరకు షటిల్ సర్వీస్ బస్సులు నడపాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ రైల్వేస్టేషన్ వల్ల ఈ ప్రాంతంలోని ప్రజలకు ఎంతో ఉపయోగం అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏడాది డిసెంబర్ 31 తేదీలోపు సిరిసిల్లకు రైలు సర్వీస్ ప్రారంభిస్తామని ప్రకటించారు.వచ్చే ఏడాది వేములవాడ.. అలాగే 2029లోపు కొత్తపల్లి వరకు ఈ రైల్వే లైన్ పనులు పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు.

## ఆ కేంద్రమంత్రిపై గన్ ఎక్కుపెట్టిన రాహుల్ గాంధీ

# ఓపెన్ లెటర్ లోక్ సభలో వీటిపైనే.. !!



**ఢిల్లీ:**ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన నిర్వహించిన విద్యార్థులపై పోలీసుల దాడి దేశవ్యాప్తంగా ఆందోళనలకు గురి చేసింది. దీనిపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడికి పూర్తి బాధ్యత వహించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. జవాబుదారీతనం తీసుకోవాలని అన్నారు. వారిపై విచక్షణారహితంగా పోలీసులతో దాడి చేయించడం శ్రేయస్కరం కాదని, దీనిపై మౌనం వీడాలని చెప్పారు.ఈ మేరకు కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాకు కొద్దిసేపటి కిందటే రాహుల్ గాంధీ లేఖ రాశారు. ఇందులో అనేక అంశాలను ప్రస్తావించ ారాయన. దేశంలో జవాబుదారీతనంతో కూడిన విద్యా విధానాన్ని ఏర్పాటు చేయాలన్న విద్యార్థుల ఆవేదనను ఆలకించి, దాన్ని పరిష్కరించడానికి బదులుగా పోలీసులు, కేంద్ర భద్రత బలగాలతో దాడి చేయించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. టియర్ గ్యాస్ ప్రయోగించడమే కాకుండా, ప్రాణాంతక ఆయుధాలను కూడా ఉపయోగించారని ఆరోపణలు చేశారు.

పోలీస్ చర్యలో వందలాది మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని రాహుల్ గాంధీ తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రాణాంతక పెల్లెట్ గన్లను ఉపయోగించడాన్ని ఆయన తప్పుపట్టారు. ఈ ఘర్షణల వల్ల అనేక మంది యువత తీవ్ర గాయాలపాలయ్యారని, వారిలో ఒక జర్నలిస్టు కూడా ఉన్నాడని గుర్తుచేశారు. తీవ్రంగా గాయపడిన 19 ఏళ్ల విద్యార్థి సాహిల్ లోచాబ్‌ను తాను వ్యక్తిగతంగా కలిశానని రాహుల్ గాంధీ లేఖలో వెల్లడించారు.

పెల్లెట్ బుల్లెట్లు తగలడం వల్ల ప్రస్తుతం ఆ యువకుడు తీవ్ర వేదన అనుభవిస్తున్నాడని, ఒక కన్ను కోల్పోయే ప్రమాదంలో ఉన్నాడని పేర్కొన్నారు. దీనితో పాటు నిరసనల్లో పాల్గొన్న మహిళా విద్యార్థులపై పురుష పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని, వారిపై ఉద్దేశపూర్వకంగా దాడులు చేశారని అన్నారు. ఢిల్లీలో శాంతిభద్రతలను పర్యవేక్షించే భద్రతా బలగాలు నేరుగా కేంద్ర హోంశాఖ పరిధిలోకి వస్తాయని, అందువల్ల హోంవ ంత్రిగా అమిత్ షా ఈ బాధ్యత నుంచి తప్పించుకోలేరని తేల్చి చెప్పారు.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి రాహుల్ గాంధీ రెండు ప్రశ్నలను సంధించారు. మొదటిది.. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పెల్లెట్ గన్లు, ప్రాణాంతక బలప్రయోగానికి హోమ్ మంత్రిగా అధికారి అన్నారు.

# మంత్రి రిజైన్ చేస్తే సరిపోదు..

### మళ్లీ జరగకుండా సంస్కరణలు తేవాలి

: కవిత



**హైదరాబాద్, జులై 26:**నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత స్పందించారు. కేవలం మంత్రి రిజైన్ చేస్తే సరిపోదని శనివారం కవిత ఎక్స్ లో పోస్ట్ చేశారు.

# స్ట్రాంగ్ వార్నింగ్!

### వారి బాధలు అర్థం చేసుకోండి..



**ఢిల్లీ:**సొంత పని కోసం లేదా పన్ను సమస్యల పరిష్కారం కోసం వచ్చే సామాన్య ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పించుకోవద్దని, వారి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ అధికారులకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. నిబంధనలను పక్కనబెట్టాల్సిన అవసరం లేదని, అయితే పౌరులకు చట్టబద్ధంగా అందాల్సిన సేవలను అనవసరమైన ఆలస్యం లేకుండా అందించడం అధికారుల బాధ్యత అని ఆమె తేల్చి చెప్పారు.ముంబైలోని నారీమన్ పాయింట్ వద్ద నూతనంగా నిర్మించిన 13 అంతస్తుల 'ఆదాయకర్ సింధు' ఐటీ భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా మంత్రి మాట్లాడారు. స్వయంగా ప్రభుత్వ శాఖ అయిన ఐటీ విభాగమే ఈ భవన నిర్మాణానికి సంబంధించిన అనుమతులు పొందడానికి ఎన్నో ఏళ్లు నిరీక్షించాల్సి వచ్చిందని గుర్తుచేశారు. ఒక ప్రభుత్వ విభాగానికే ఇన్ని తిప్పలు ఉంటే, సాయం కోసం వచ్చే సామాన్య పౌరుడి పరిస్థితి ఏంటో అధికారులు ఆలోచించాలని, అధికారుల పరిధిలో ఉన్న పనుల కోసం చేయాలని హితవు పలికారు.

## నాలుగు దశాబ్దాల తర్వాత విజయనగరం

# గడ్డపైకి ప్రధానమంత్రి..



**విజయనగరం:** అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఆగస్ట్ ఒకటో తేదీ ప్రారంభం కానుంది. ప్రధానమంత్రి మోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో విజయనగరం జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్నారు. 1983లో ప్రధానమంత్రి హోదాలో ఇందిరా గాంధీ ఇక్కడ పర్యటించారు. ఆ తర్వాత 43 ఏళ్లకు ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయనగరం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటన కోసం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగస్ట్ ఒకటో తేదీన విజయనగరం జిల్లాలో పర్యటించనున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని ప్రారంభిస్తారు. ఆగస్ట్ ఒకటో తేదీన జరిగే అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అట్టహాసంగా ఏర్పాట్లు చేస్తోంది. మరోవైపు దాదాపు 43 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత విజయనగరం గడ్డపై ప్రధానమంత్రి అడుగుపెట్టనున్నారు. 1983లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎన్నికల ప్రచారం కోసం విజయనగరంలో పర్యటించారు. విజయనగరంలోని మహారాజా స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో అప్పటి ప్రధాని ఇందిర పాల్గొన్నారు.43 ఏళ్ల విరామం తర్వాత మళ్లీ ఇప్పుడు ప్రధానమంత్రి హోదాలో నరేంద్ర మోదీ విజయనగరం గడ్డపై అడుగుపెట్టనున్నారు. భోగాపురంలో జీఎంఆర్ గ్రూప్ నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని ప్రారంభిస్తారు. రూ.4500 కోట్ల వ్యయంతో ఈ విమా నాశ్రయాన్ని నిర్మించారు. మరోవైపు ప్రధానమంత్రి విజయ ానగరం పర్యటన కోసం ఏపీ ప్రభుత్వం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది. ఆరువేల వాహనాల పార్కింగ్ కోసం ఐదు ప్రాంతాలను గుర్తించారు. సంప్రదాయ నృత్యాలతో ప్రధానమంత్రికి స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.మరోవైపు 43 ఏళ్ల తర్వాత ప్రధానమంత్రి విజయనగరానికి రానుండటంతో.. ఉత్తరాంధ్రపై దేశవ్యాప్తంగా దృష్టి కేంద్రీకృతమవుతుందని ఇక్కడి జనం భావిస్తున్నారు.

# కొల్చారం మండల ఫోరం అధ్యక్షుడు, పైతర గ్రామ సర్పంచ్ యాబన్నగారి రవితేజ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా




**కొల్చారం, జూలై 26, ( మెదక్ టుడే న్యూస్):** మెదక్ జిల్లా కొల్చారం మండల ఫోరం అధ్యక్షుడు, పైతర గ్రామ సర్పంచ్ యాబన్నగారి రవితేజ రెడ్డి జన్మదిన వేడుకలు ప్రైవేట్ ఫామ్ హౌస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రవితేజ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రవితేజ రెడ్డి ప్రజాసేవలో ఆదర్శంగా నిలుస్తున్నారని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు రావాలని సూచించారు. అలాగే రాజకీయాల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఏడుపాయల దుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో రవితేజ రెడ్డి అష్టైశ్వ ర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండిన జీవితాన్ని గడపాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు తునికులపల్లి సంతోష్ రావు, మాజీ సర్పంచ్ ఎల్లేశం, తుక్కాపూర్ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు, సోమ నర్సింలు, బోయిని ఆంజనేయులు, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయండి : తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్




**చేగుంట జూలై 26 మెదక్ టుడే న్యూస్**
ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆగస్టు 1న ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నా పోస్టర్ ను తపస్ చేగుంట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేశ్,తంగేళ్ల పల్లి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ వరంగల్ ఏకశిలా పార్కు వద్ద సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల ధర్నాకు హాజరై, అప్పటి పిసిసి ప్రెసిడెంట్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేము అధికారంలోకి వచ్చిన 100 రోజులలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు హామీలను నెరవేర్చకపోవడం శోచనీయమని, 29 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన జీతాన్ని వెంటనే చెల్లించాలని,కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా జీఓ 317 బాధితులందరికీ న్యాయం, సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు, పెండింగ్ డిఏలను, జిపిఎఫ్ బకాయిల విడుదల, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే పిఆర్సి అమలు, మోడల్ స్కూల్, కేజీబివి, గురుకుల,రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పదవి విరమణ పొందిన ఉద్యోగులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని వారన్నారు. ఈ తపస్ జిల్లా బాధ్యులు సుమతి, సురేందర్,రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# వల్లూరుగ్రామపంచాయతీలో జలసిరి పై గ్రామసభ

**- ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణానికి పిలుపు**




**చేగుంట, జూలై 26 మెదక్ టుడే న్యూస్** చేగుంట (నార్సింగ్) మండలం వల్లూరు గ్రామపంచాయతీలో విబిజి రాంజీ కార్య క్రమంలో భాగంగా తెలంగాణ జలసిరి పథకంపై మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ ఘనంగా నిర్వహిం చారు. గ్రామ సర్పంచ్ పిప్పిరి వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కరువు వల్ల కలిగే దుష్ప్రభావాలను తగ్గిం చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ "ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంట కుంట, ప్రతి ఊరికి ఊట కుంట"నిర్మించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా డ్రైనేజీ చివరన ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, వర్షపు నీటి నిల్వ నిర్మాణాలు, బావుల పునర్భరణ నిర్మాణాల ప్రాముఖ్యతను వివరించారు. జలసిరి పథకంపై అవగాహన కల్పించే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో ఉపస ర్పంచ్ మియాపురం రేఖ మధు, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి ముత్యం, ఐకెపి వివో ఏ, వివో లీడర్లు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధి హామీ సీనియర్ మెట్లు, కూలీలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన చేసిన బిఆర్ఎస్ నాయకులు



**చేగుంట జూలై 26 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన వడ్ల వజ్రమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి దశ దిశ కర్మకు చేగుంట బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజిరెడ్డి ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యం, వడియారం బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కౌడి స్వామి 2000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినారు. ఈ కార్యక్రమంలో వడియారం బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కౌడి స్వామి, వార్డు మెంబర్లు మీర్ గయాస్ ఉద్దీన్, అనిల్,కుటుంబ సభ్యులు మామిండ్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరు నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్ చెరు, జులై 26:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ఓటర్ల నమోదు బాధ్యత: స్థానికంగా నివాసముంటున్న ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియలో తమ వివరాలను విధిగా నమోదు చేయించుకోవాలి. మినీ ఇండియాగా పటాన్ చెరు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి జీవనోపాధి పొందు తున్న కార్మికులు, ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి. అభివృద్ధికి పునాది: ప్రతి ఓటు పటాన్చెరు భవిష్యత్తుకు, సమగ్రాభివృద్ధికి కీలకం. లక్ష్యం: ఎస్ఐఆర్ ప్రక్రియలో పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలి. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఓటర్లందరూ భాగస్వాములు కావాలని పటాన్ చెరు. శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.
ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు మరియు కార్మికుల కోసం నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందడానికి స్థానికంగా ఓటు హక్కు ఉండడం ఎంతో అవసరమన్నారు. ఓటు ద్వారానే ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి వెళ్తాయని, నియోజకవర్గ భవిష్యత్తుకు ప్రతి ఓటూ కీలకమని స్పష్టం చేశారు. పటాన్చెరు నియోజకవర్గం 'మినీ ఇండియా'గా విరాజిల్లుతోందని, ఇక్కడ వివిధ రాష్ట్రాల ప్రజలు స్థానికంగా నివసిస్తూ ఓటు హక్కు కలిగి ఉన్నారని తెలిపారు. కుల, మత, ప్రాంతీయ భేదాలు లేకుండా అందరి సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని, భిన్నత్వంలో ఏకత్వానికి పటాన్చెరు ప్రతీకగా నిలుస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన నాయికోటి రాజును ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సదస్సులో సీనియర్ నాయకులు శంకర్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, యాదగిరి యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, బాల్ రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అంతిరెడ్డి, రామచంద్ర రెడ్డి, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫెన్సింగ్ ఏరియా దుర్గామాత ఆలయంలో ఘనంగా బోనాల వేడుకలు

**- పాల్గొన్న పటాన్‌చెరు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి**




**పటాన్‌చెరు, జూలై 26:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** ఆషాఢ మాస బోనాల మహోత్సవాల సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఫెన్సింగ్ ఏరియా శ్రీ దుర్గామాత ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించారు. రాష్ట్ర ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఆషాఢ బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఇలాంటి సాంస్కృతిక పండుగలు సమాజంలో ఐక్యతను, భక్తిభావాన్ని మరింత పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజేష్, నరేష్, జాకీర్, అనిల్, తనాజీ, మరియు బీఆర్ఎస్ మైనారిటీ సీనియర్ నాయకులు ఘౌస్ భాయ్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర స్వీయ-పునరుద్ధరణ కాంక్రీటుపై పరిశోధనకు పీహెచ్.డీ.

**పటాన్ చెరు, జులై 26:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సివిల్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి సయ్యద్ రియాజ్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సుస్థిర నిర్మాణం కోసం బాసిల్లస్ సబ్టిలిస్ బాక్టీరియాను జోడించి స్వీయ-పునరుద్ధరణ కాంక్రీటు సూక్ష్మ నిర్మాణ విశ్లేషణపై ప్రయోగాత్మక పరిశోధన' చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అసోసి యేట్ ప్రొఫెసర్ డాక్టర్ హేమరాజు పొల్లాయి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, స్వీయ-పునరుద్ధరణ కాంక్రీటులో బాసిల్లస్ సబ్టిలిస్ బాక్టీరియా యొక్క వినూత్న అనువర్తనాన్ని అన్వేషించినట్టు తెలిపారు. ప్రయోజనకరమైన బాక్టీరియాను చేర్చడం ద్వారా కాంక్రీటు సూక్ష్మ పగుళ్లను స్వయంగా ఎలా బాగు చేసుకోగలదో, తద్వారా దాని మన్నికను గణనీయంగా పెంచి, నిర్మాణాల సేవా జీవితాన్ని పొడిగించి, నిర్వహణ ఖర్చులను ఎలా తగ్గించగలదో ఈ పరిశోధన నిరూపించిందన్నారు. బాక్టీరియా స్వీయ-పునరుద్ధరణ సాంకేతికత, కాంక్రీటు యొక్క దీర్ఘకాలిక పనితీరును, స్థితిస్థాపకతను మెరుగుపరుస్తుందని, అదే సమయంలో




పర్యావరణ సుస్థిర, పర్యావరణ అనుకూల నిర్మాణ పద్ధతులను ప్రోత్సహిస్తుందని ఈ అధ్యయనం బలమైన శాస్త్రీయ ఆధారాలను అందిస్తుందని పేర్కొన్నారు. ఈ పరిశోధన ఫలితాలు, మన్నిక, సుస్థిరతను మిళితం చేసే తదుపరి తరం నిర్మాణ సామగ్రి అభివృద్ధికి విలువైన తోడ్పాటును అందిస్తాయని భావిస్తున్నట్టు తెలియజేశారు. ఈ పరిశోధన స్వీయ-పునరుద్ధరణ కాంక్రీట్, అధునాతన నిర్మాణ సామగ్రి, సుస్థిర మౌలిక సదుపాయాల అభివృద్ధి రంగాలలో భవిష్యత్ అధ్యయనాలకు ఒక ముఖ్యమైన సూచనగా ఉపయోగపడుతుందని విశ్వవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. ఇది ఆవిష్కరణ, శాస్త్రీయ నైపుణ్యం ద్వారా వాస్తవ ప్రపంచ ఇంజనీరింగ్ సవాళ్లను పరిష్కరించే అధిక-ప్రభావ పరిశోధనను ప్రోత్సహించాలనే గీతం నిబద్ధతను కూడా బలపరుస్తోందన్నారు. డాక్టర్ సయ్యద్ రియాజ్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర సీహెచ్. అఖిలేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించడమే గాక, పరిశోధన పట్ల ఆయన అంకితభావాన్ని ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ రియాజ్ కృషి సుస్థిర నిర్మాణ సాంకేతికతలకు అర్థవంతమైన తోడ్పాటును అందిస్తుందని, అలాగే ఈ రంగంలోని భవిష్యత్ పరిశోధకులకు స్ఫూర్తినిస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేసినట్టు తెలిపారు.

# కాకినాడ కు వెళ్లే సూపర్ లగ్జరీ బస్సు సమయం వేళలో మార్పు

**రామగుండం,జులై 26** ప్రతి రోజు గోదావరిఖని నుండి కరీంనగర్,హన్మకొండ, వరంగల్,ఖమ్మం,సత్తుపల్లి,రాజమండ్రి మీదుగా కాకినాడ కు వెళ్ళు సూపర్ లగ్జరీ బస్సు సమయాలను మార్చడం జరిగింది.గోదావరిఖని నుండి సాయంత్రం 05.00 గంటలకు కాకినాడకు బయలు దేరే సమయాన్ని ఉదయం 06.00 గంటలకు మార్చడం జరిగింది.అలాగే కాకినాడ నుండి గోదావరిఖనికి సాయంత్రం 06.00 గంటలకు ఉన్న సమయాన్ని ఉదయం 06.00 గంటలకు మార్చడం జరిగింది. కావున ప్రయాణికులు గమనించి ఇట్టి సర్వీసును సద్వినియోగం చేసుకోగలరని డిపో మేనేజర్ కవిత ఒక ప్రకటనలో తెలిపారు.

# తబితా ఆశ్రమంలో ఘనంగా గోరింటాకు వేడుకలు




**రామగుండం,జులై 26**
ఆదివారం రామగుండం తబితా ఆశ్రమంలో ఆడపిల్లలందరికి మహిళా మణుల ఆధ్వర్యంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు వేడుకలు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వహణలో వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.అనంతరం ఈ కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థల ఐక్య వేదిక మహిళలు మరియు శ్రీ సీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో గోలివాడ చంద్రకళ ముఖ్యతిథులుగా హాజరై మాట్లాడుతూ ఆషాడం మాసం పురస్కరించుకొని గోరింటాకు సంబరాలు ఆశ్రమ పిల్లలతో కలిసి జరుపుకోవడం ఆనందకరమని,గోరింటాకు పెట్టుకోవడం వల్ల చర్మ వ్యాధులను అరికడుతుందని, శరీరంలో వేడిని తగ్గిస్తుందని, అందాన్ని పెంపొందిస్తుందని తలకు పెట్టుకుంటే చుండ్రు నివారణ కూడా ఉపయోగపడుతుందని అన్నారు.కృత్రిమంగా దుకాణాల్లో దొరికే కోన్లను వాడకుండా ప్రకృతి అందించిన సహజసిద్ధమైన గోరింటాకు వాడడం ఆరోగ్యానికి శ్రేయస్కారమని,గోరింటాకు అమ్మ వారి స్వరూపము అని మన సంస్కృతి, సంప్రదాయంలో గోరింటాకు ఆషాడం మాసంలో పెట్టుకోవడం ఒక ఆనవాయితీగా తరతరాల నుండి వస్తుందన్నారు. అనంతరం పిల్లలందరికి రుచికరమైన భోజనాలు వడ్డించామని తేలిపారు.ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ తబితా నిర్వాహకులు విమల,విరెందర్,లేనిన్ శ్రీనివాస్ తో పాటు మహిళా సోదరి మణులు పాల్గొన్నారు.

# ఎదల సొంతింటి కల సాకారం కావడం ఆనందదాయకం.

**- మల్లేశంపల్లి లో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి**





**దౌల్తాబాద్ జూలై 26** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారులు గౌరవప్రదమైన జీవితాన్ని ప్రారంభిస్తున్నారని దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని మల్లేశంపల్లి గ్రామానికి చెందిన శివంది భాగ్య నర్సయ్య దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సొంతిల్లు ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి జరుగుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా పెద్దపీట వేస్తోందని చెప్పారు.ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి, గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, స్థానిక సర్పంచ్ జక్కా యశోద, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి,సర్పంచు బండారు లాలూ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, పిఎసిఎస్ డైరెక్టర్ బుడ్డ రమేష్, సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాసరావు,దౌల్తాబాద్ ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ,కాంగ్రెస్ నాయకులు కిష్టారెడ్డి,డాకోళ్ల ఆంజనేయులు గౌడ్,సుధాకర్,రైతన్న, శ్రీనివాస్ గౌడ్,తలారి యేసు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగుకు ప్రత్యామ్నాయ పంటలే మేలు..!

**-జూలై 27--29 వరకు జిల్లాలో 21 రైతు వేదికల్లో విత్తన మేళాలు -- కలెక్టర్ ప్రతిమా సింగ్**




**మెదక్,జూలై,26,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)**
రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు జిల్లాలోని 21 రైతు వేదికల్లో విత్తన మేళాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం లోటు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, తక్కువ నీటితో అధిక దిగుబడి ఇచ్చే ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించడమే విత్తన మేళాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.తక్కువ నీరు -- ఎక్కువ లాభం" అనే లక్ష్యంతో రైతులు సాంప్రదాయ వరి సాగుకు బదులుగా కంది, పెసర, మినుము, మొక్కజొన్న, కూరగాయల పంటలను సాగు చేయాలని సూచించారు.ఇలా చేస్తే వర్షాభావ పరిస్థితుల్లో కూడా రైతులు నష్టపోకుండా ఆర్థికంగా లాభపడే అవకాశముందని పేర్కొన్నారు.విత్తన మేళాల్లో రైతులకు నాణ్యమైన కంది, పెసర, మినుము,మొక్కజొన్న, కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.విత్తన మేళాలు నిర్వహించే రైతు వేదికలు:అల్లాదుర్గ్, రేగోడు, శంకరంపేట (ఏ), టేక్మాల్, కౌడిపల్లి, చిల్పిచేడ్, కుల్చారం, వెల్దుర్తి, మాసాయిపేట, నర్సాపూర్, శివంపేట్, మనోహరాబాద్, తూప్రాన్, మెదక్, హవేలీఘన్పూర్, పాపన్నపేట,శంకరంపేట (ఆర్), చేగుంట,నర్సింగి,నిజాంపేట,రామాయంపేట మండల క్లస్టర్లలోఈమేళాలునిర్వహించనున్నట్లుతెలిపారు.ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయదలచిన రైతులు తమ సమీప రైతు వేదికలను సందర్శించి, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు తగిన విత్తనాలను పొందాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే ప్రజాప్రతినిధులను ఈ కార్యక్రమాలకు ఆహ్వానించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.జిల్లా రైతులందరూ జూలై 27 నుంచి 29 వరకు నిర్వహించే విత్తన మేళాలకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ రైతులను కోరారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రధాన అనుచరుడు ఏ.పద్మా రెడ్డి పై కేసు నమోదు

- **దళిత మహిళా జర్నలిస్టును దూషించినందుకు అట్రాసిటీ కేసు నమోదు**
- **ఎమ్మెల్యే బిఎల్ఆర్ పేరు చెప్పుకొని బెదిరింపుల రాజకీయం.?**
- **కల్తీ పనీర్ వ్యవహారాన్ని ప్రశ్నించినందుకే దాడి చేశారా.?**
- **అక్రమ దందాలకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు**
- **పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి నిజానిజాలు బయటపెట్టాలని ప్రజల డిమాండ్**



**హైదరాబాద్,జూలై,26,మెదక్ టుడే న్యూస్:(స్టేట్ బ్యూరో)**
కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో దళిత మహిళా జర్నలిస్టును దూషించడం, బెదిరించడం వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రధాన అనుచరుడు ఎ.పద్మారెడ్డి పై "ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ" చట్టం కింద కేసు నమోదైనదని బాధితులు తెలిపారు. జర్నలిస్టు విధులు నిర్వహిస్తూ కుషాయిగూడ లోని మురళీకృష్ణ పార్లర్ లో కల్తీ పనీర్ విక్రయాల అంశాన్ని వెలుగులోకి తీసుకురావడానికి ప్రయత్నించగా, ఆమెను లక్ష్యంగా చేసుకొని అత్యంత అసభ్య పదజాలాలతో దుర్భాషలాడటంతో పాటు రిపోర్టర్లను సైతం బెదిరించారనే ఆరోపణలు


8:49
chrome-native://p
FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
T.S.P.M. Orders 470,500
1. District Malkajgiri P.S. Kushaiguda Year 2026 FIR No. 561/2026 Date 25-07-2026
2. Acts & Section(s): 351(2) BNS,3(1)(r) SC ST POA ACT
3. a) Occurrence of Offence: Day Thursday Date & Time From 16-07-2026 14:30:00
Date & Time To Prior To Time Period
b) Information Received at P.S.: Date & Time 25-07-2026 15:30:00
General Diary Reference: Entry No 37 Date & Time 25-07-2026 15:30:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S.: 1 km, West Beat No.
b) Address Place At Murali Krishna Milk Parlour, Kushaiguda Area/Mandal Street/Village
City/District MEDCHAL MALKAJGIRI State Telangana PIN
c) In case, outside the limit of this Police Station, then
Name of P.S. District
6. Complainant / Informant:
a) Name Smt. B. Vani
b) Father's /Husband's Name Swamy
c) Date/Year of Birth Age 40 Years
d) Nationality India e) Caste
f) Passport No Date of Issue Place of Issue
g) Occupation Media Person Mobile No. 8464926265
h) Address House No H. No. 4-7-9/27/1/1, Indira Nagar Colony, Road No. 6, Nacharam Area/Mandal Uppal Street/Village Indira Nagar colony
City/District MEDCHAL MALKAJGIRI State TELANGANA PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
Serial No : 1
a) Name Padma Reddy
b) Father's /Husband's Name
c) Occupation d) Caste e) Gender Male
f) Age Nationality India
g) Address
House No Street/Village Area/Mandal
City/District State PIN
h) Phone(Off) Phone(Resi) Cell No

వినిపిస్తున్నాయి.స్థానికంగా వినిపిస్తున్న ఆరోపణల ప్రకారం, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రధాన అనుచరుడిగా చెప్పుకునే ఎ. పద్మా రెడ్డి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేరును, అధికారంను అడ్డుపెట్టుకొని అనేక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారనే ప్రచారం సాగుతోంది.కల్తీ పనీర్ విక్రయాలపై ప్రశ్నించిన మహిళా జర్నలిస్టుపై తీవ్ర స్థాయిలో వ్యక్తిగత దూషణలకు దిగడమే కాకుండా, "రిపోర్టర్ల అంతు చూస్తా' "ముక్కు నేలకు రాయిస్తా" "పిచ్చకుంట్ల రిపోర్టర్లు" అంటూ హెచ్చరికలు చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు.ఇదే మొదటిసారి కాదని, గతంలో కూడా ఆయనపై పలు ఆరోపణలు వచ్చినప్పటికీ ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న బేతి సుభాష్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇలా అధికార పార్టీ నాయకుల పేర్లు వినియోగిస్తూ స్థానికంగా సిసిఎస్(చర్లపల్లి కాలనీల సమైక్య) ని అడ్డుపెట్టుకొని అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ ఏ ఉద్యోగం చేయకుండా కేవలం సెటిల్మెంట్లే జీవనోపాధిగా చేసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారనే చర్చ ప్రజలలో కొనసాగుతోంది. వాస్తవానికి అక్రమాలకు మధ్యవర్తిగా వ్యవహరించడం వసూళ్లే ధ్యేయంగా పెట్టుకొని జీవించడం జరుగుతుందని, అయితే అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపైన బెదిరింపులకు పాల్పడుతూ వాస్తవాలను వెలుగులోకి తీసుకురాకుండా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి పడేటట్లు చేసిండన్న విమర్శలు ఏ. పద్మా రెడ్డి పై చాలా ఉన్నాయి.ఈ ఘటన జరిగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి వారం రోజులు అయిన ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు నిన్న 25 తేదీ నాడు జర్నలిస్టు సంఘాల ఒత్తిడితో కేసు నమోదు అయ్యింది అంటే ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రభావం పోలీసు అధికారులపై ఎంత తీవ్రస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు అని జర్నలిస్టు సంఘాలు మండిపడుతున్నాయి.కుషాయిగూడ పరిధిలో అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేని షెడ్లు, నిబంధనలకు విరుద్ధంగా బోరింగ్‌లు,ఇతర అక్రమ కార్యకలాపాలకు ఆయన పూర్తిగా సహకరిస్తున్నారనే ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారాల్లో ప్రజాప్రతినిదుల పేరును ఉపయోగించి వసూళ్లు జరిగాయనే అభియోగాలు కూడా ఉన్నాయి. ఈ విషయం తెలిసి ప్రజాప్రతినిధులు కూడా మౌనంగా ఉండడం వెనుక అంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి.అధికారులు గతంలో జరిగిన విషయాలపై కూడా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.ఒక మహిళా జర్నలిస్టు తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్న సమయంలో ఆమెపై దుర్భాషలు మాట్లాడటం, బెదిరింపులకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛను, పత్రికా స్వేచ్ఛను అవినీతి అక్రమాలు చేసేవాళ్లు అణిచివేసే ప్రయత్నాలను సహించబోమని జర్నలిస్టు సంఘాలు హెచ్చరించాయి. ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పుకొని చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలు జరిగితే వాటిపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం రాజీపడకుండా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. సమాజంలో జరుగుతున్న అనేక అక్రమాలకు రాజకీయ అండ ఉందనే అనుమానాలు తొలగించాలంటే ఆరోపణలపై నిష్పక్షపాత దర్యాప్తు జరిపి, ఎవరైనా తప్పు చేసినట్లు తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనపై నమోదైన కేసు దర్యాప్తు పారదర్శకంగా సాగి, బాధితురాలికి న్యాయం జరగడంతో పాటు భవిష్యత్తులో జర్నలిస్టులపై బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడే వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి. ఎంపల్లి పద్మా రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును దళిత మహిళా జర్నలిస్ట్ వాణి ఫిర్యాదు మేరకు నమోదు చేసినట్టు కుషాయిగూడ సిఐ ఎల్ భాస్కర్ రెడ్డి మీడియాకు తెలిపారు

# రంగురంగుల గాజులతో శోభాయమానంగా ఏడుపాయల వనదుర్గమ్మ


**- ఆషాఢ మాసం రెండో ఆదివారం ప్రత్యేక అలంకరణ..అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు**

**పాపన్నపేట,జూలై,26, (మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ )**
మెదక్ జిల్లా:పాపన్నపేట మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఏడుపాయల శ్రీ వనదుర్గమ్మ ఆలయం ఆషాఢ మాసం రెండో ఆదివారం సందర్భంగా భక్తుల సందోహంతో కళకళలాడింది.ఈ సందర్భంగా వనదేవత దుర్గమ్మను రంగురంగుల గాజులతో అత్యంత వైభవంగా అలంకరించగా, అమ్మవారుదివ్య కాంతులతో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ అపూర్వ అలంకరణను తిలకిం చేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు ఆల యానికి తరలివచ్చారు.ఉదయం తెల్లవారుజామున ఆలయ అర్చ కులు వేదమంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి పవిత్ర అభిషే కాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు, అర్చనలు, మహా మంగళహారతి సమర్పించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.రంగురంగుల గాజులతో శోభాయమానంగా కొలువుదీరిన వనదుర్గమ్మను దర్శించుకున్న భక్తులు తమ మె ుక్కులు చెల్లించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆలయ ప్రాం గణం అంతా భక్తుల రద్దీ, భజనలు, జైకారాలతో ఆధ్యాత్మిక వాతా వరణాన్ని సంతరించుకుంది. ఆషాఢ మాసం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేకఅలంకరణభక్తులను విశేషంగా ఆకట్టుకుంది



# హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలు చేపట్టడం అలవాటుగా మారింది

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలు నిబంధనల ఉల్లంఘనలే కాదని, ఇవి అలవాటుగా మారిపోయాయని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు జరగవని, అధికారులు ఆదిలోనే వాటిని అడ్డుకోవడంలో విఫలమవుతున్నారంది. అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరిస్తూ పోతే ఆస్తిపై హక్కులు లేకపోయినా ప్రైవేట్, ప్రభుత్వ స్థలాల్లో కూడా అక్రమ నిర్మాణాలు చేపట్టే అవకాశం ఉందన్నారు. తప్పు చేసిన వారు మూల్యం చెల్లించాల్సిందేనని, అక్రమ నిర్మాణాల విలువ ఆధారంగా భారీ జరిమానా విధించాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. అక్రమ నిర్మాణాలు సాధారణమయ్యాయి : రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నెక్నాంపూర్‌లో నిర్మాణాల క్రమబద్ధీకరణ కోసం పెట్టుకున్న దరఖాస్తును పరిష్కరించకపోవడాన్ని సవాల్ చేస్తూ అరుణా అగర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాల తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాలు చేపట్టడం సాధారణ అంశమైపోయిందన్నారు. అనధికార నిర్మాణాలను తొలగించాలంటూ జీహెచ్‌ఎంసీతో పాటు మున్సిపల్ అధికారులు జారీ చేస్తున్న ఆదేశాలను సవాల్ చేస్తూ ఏటా కొద్ది పిటిషన్లు దాఖలవుతున్నాయని, వాస్తవానికి కూల్చివేత ఆదేశాలు జారీ అయిన తర్వాత వాటిని నిలిపివేయాలని కోరుతూ కూడా పిటిషన్లు వేయడం అలవాటుగా మారిందని హైకోర్టు



పేర్కొంది. 2 లక్షల దరఖాస్తులు ఉంటాయేమో : క్రమబద్ధీకరణ దరఖాస్తులు చేసుకుంటూ అవి పెండింగ్‌లో ఉన్నంత కాలం అక్రమ నిర్మాణాలను కూల్చేయ రాదంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ అవుతున్నాయని న్యాయస్థానం పేర్కొంది. 2016లో హైకోర్టులో దాఖలైన ఓ ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో జీహెచ్‌ఎంసీ దాఖలు చేసిన కౌంటర్ ప్రకారం అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణ కోసం 1,38,630 దరఖాస్తులు అందాయని, దీన్ని బట్టి చూస్తే ప్రస్తుతం ఈ దరఖాస్తుల సంఖ్య 2 లక్షలు దాటి ఉండవచ్చని హైకోర్టు అభిప్రాయపడింది. రెండు అంతస్తుల వరకైతే క్రమబద్ధీకరించొచ్చు : అంతస్తులు జీహెచ్‌ఎంసీ చట్టంలోని సెక్షన్ 455, 455ఏ కింద నిర్మాణాలను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఒక్క ఉత్తర్వుతో 100 నుంచి 30 చదరపు గజాల స్థలం కలిగిన వారు నిర్మాణాల క్రమబద్ధీకరణ కోసం కోర్టును ఆశ్రయిస్తున్నారని హైకోర్టు పేర్కొంది. నిబంధనల ప్రకారం రెండంతస్తులు మాత్రమే అనుమతి ఉండగా, 3 నుంచి 5 అంతస్తులు నిర్మించి క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకుంటున్నారని హైకోర్టు తెలిపింది. ాశం ఉన్నప్పుడుక్రమబద్ధీకరించవచ్చని, ఉన్నప్పుడు మాత్ర ్మే మాత్ర ్మే క్రమబద్ధీకరణ ప్రక్రియకు వీలవుతుందని, దీని ప్రకారం ఒకటి, రెండంతస్తుల వరకు క్రమబద్ధీకరించవచ్చని, ఉన్నప్పుడు మాత్ర ్మే క్రమబద్ధీకరణ ప్రక్రియకు వీలవుతుం దని, దీని ప్రకారం ఒకటి, రెఅంతేగానీ నాలుగైదు అంతస్తుల క్రమబద్ధీకరణ ఆమోదయోగ్యం కాదని న్యాయమూర్తి పేర్కొన్నారు.'రాత్రికి రాత్రే నిర్మాణాలు జరగవు' : పెంట్ హౌస్ పేరుతోనూ అనుమతి కంటే అదనంగా ఒకటి రెండంత స్తులు అక్రమ నిర్మాణాలు చేపట్టడమే కాకుండా, ఆపైన వాస్తు కోసమని కోర్టులను నమ్మించడా నికి నిర్మాణాలు చేపడుతున్నారని న్యాయమూర్తి జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీకి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా కొనసాగుతునాయన్నారు. ఇందులో చాలా తక్కువ సంఖ్యలో మాత్రమే కోర్టుకు వస్తున్నాయన్నారు. అది ఇరుగు పొరుగు వారి ఫిర్యాదులతోనే తెలుస్తున్నాయని, నిర్మాణాలు రాత్రికి రాత్రే జరగవని, ప్రారంభ దశలోనే నిర్మాణాలను నిలిపియాలని ఆశిస్తున్నా, అది ఆచరణలో జరగడం లేదని హైకోర్టు పేర్కొంది. అక్రమ నిర్మాణదారుడికి అలవాటుగా మారొచ్చు : అనధికార నిర్మాణాలు నిరంతరాయంగా కొనసాగితే సమాజానికి తప్పుడు సందేశాలు వెళతాయని, చట్ట ప్రకారం నిర్మించుకుని శిస్తు చెల్లిస్తుంటే, చట్టాన్ని పట్టించుకోని వారు తప్పించుకుంటున్నారనే అభిప్రాయం కలుగుతుందన్న ఆందోళనను హైకోర్టు వ్యక్తం చేసింది. అంతేకాకుండా అక్రమ నిర్మాణదారుడికి ఇది అలవాటుగా మారి, మరో అనధికార నిర్మాణానికి పాల్పడవచ్చని, ఆయా నిర్మాణాలను అడ్డుకోవడానికి పాటు కఠినమైన విధానం ఉన్నట్లు కనిపించడం లేదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.

# అదృశ్యమైన ముగ్గురు బాలికలు.. చివరికి కథ సుఖాంతం.

**హైదరాబాద్:** దోమలగూడ ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలికల అదృశ్యం కేసులో సికింద్రాబాద్ పోలీసులు కీలక పురోగతి సాధించారు. ముగ్గురు చిన్నారులు ఛత్తీస్‌గఢ్‌లో ఉన్నట్లు గుర్తించి వారిని చాకచక్యంగా కాపాడారు. అనంతరం హైదరాబాద్‌లోని ఓ సఖీ సెంటర్‌కు తరలించి వైద్య పరీక్షలు చేయిస్తున్నారు. తల్లిదండ్రులు తరచూ గొడవల పడటంతోనే బాలికలు ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సికింద్రాబాద్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి వెల్లడించారు.సికింద్రాబాద్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఈ నెల 19న దోమలగూడకు చెందిన ముగ్గురు బాలికలు అదృశ్యమయ్యారు. వారి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టామని చెప్పారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి బాలికల కదలికలను గుర్తించినట్లు వెల్లడించారు. హిమాయత్‌నగర్‌లో ఆ రోజు తెల్లవారుజామున 2 గంటలకు ఆటో ఎక్కి కాచిగూడకు చేరుకున్న బాలికలు.. అక్కడి నుంచి మరో ఆటోలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ గేట్ నంబర్–8 వద్దకు వెళ్లారని తెలిపారు. అనంతరం 6వ ప్లాట్‌ఫామ్‌పై సుమారు 10 నిమిషాల పాటు ఉన్నారని




పేర్కొన్నారు. ఆ తర్వాత రైల్వే ట్రాక్ దాటి జేమ్స్ స్ట్రీట్ వైపు వెళ్లి లోకల్ రైలులో ప్రయాణించినట్లు సీసీటీవీ ఫుటేజీల ద్వారా గుర్తించామని డీసీపీ చెప్పారు. ఆ తర్వాత సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో దాన్‌పూర్ ఎక్స్‌ప్రెస్ ఎక్కి ఛత్తీస్‌గఢ్‌లోని ధంకేర్ జిల్లాకు చేరుకున్నట్లు దర్యాప్తులో తేలిందని డీసీపీ వివరించారు. అక్కడ పరిచయం ఉన్న ఓ వ్యక్తి వద్ద బాలికలు ఆశ్రయం పొందారని, పని ఇప్పించాలని అతడిని కోరడంతో అనుమానం వచ్చి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చాడని తెలిపారు. దీంతో తెలంగాణ పోలీసులు, అక్కడి పోలీసులతో సమన్వయం చేసుకుని బాలికలను సురక్షితంగా అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. ప్రస్తుతం వారిని సఖీ భరోసా సెంటర్‌కు తరలించి వైద్య పరీక్షలు, కౌన్సెలింగ్‌తో పాటు ఇతర చట్టపరమైన ప్రక్రియలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని ప్రక్రియలు పూర్తయిన అనంతరం మరో రెండ్రోజుల్లో బాలికలను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తామని డీసీపీ చెప్పారు.

# పనిమనుషుల నియామకంలో నిర్లక్ష్యం వద్దు:




**హైదరాబాద్, జులై 26:** నగరంలో ఇళ్లలో పనిచేసే వారి జరుగుతున్న దొంగతనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పని మనుషుల నియామకంలో యజమానుల అజాగ్రత్తే ఈ నేరాలకు ప్రధాన కారణమని హైదరాబాద్ సిటీ పోలీసులు హెచ్చరించారు. పనిమనుషుల నియామకంలో నిర్లక్ష్యం వద్దని పోలీసులు సూచిస్తున్నారు. గడచిన రెండేళ్లలో నగరవ్యాప్తంగా దాదాపు 565 సర్వెంట్ థెఫ్ట్ కేసులు నమోదైనట్లు పోలీసుల విశ్లేషణలో వెల్లడైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...నమోదైన మొత్తం కేసుల్లో 65 గ్రేవ్ (తీవ్రమైనవి) కాగా, 500 నాన్ గ్రేవ్ కేసులు ఉన్నాయి. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు, ఒంటరిగా ఉంటున్న విద్యార్థులు, వృద్ధులు ఎక్కువగా ఈ ముఠాల బారిన పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. జోన్ల వారీగా పరిశీలిస్తే జూబ్లీహిల్స్ జోన్‌లో అత్యధికంగా 173 కేసులు నమోదు కాగా, సికింద్రాబాద్‌లో 88, ఖైరతాబాద్‌లో 77, గోల్కొండలో 70, రాజేంద్రనగర్‌లో 63, శంషాబాద్‌లో 49, చార్మినార్ జోన్‌లో 45 కేసులు నమోదయ్యాయి. ఇతర రాష్ట్రాలు, విదేశీ మూలాలున్న ముఠాలు పనిమనుషులుగా ఇళ్లలోకి ప్రవేశించి విలువైన ఆస్తులను దోచుకెళ్తున్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో ఇంటి ఓనర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. పనిమనుషులను నియమించుకునే ముందు పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరి చేయాలని, వారి ఆధార్ కార్డు, పూర్తి చిరునామా, ఫొటో, గతంలో పనిచేసిన ప్రదేశాల వివరాలను తప్పనిసరిగా సేకరించాలని కోరారు. నెల రోజుల పాటు వారి కదలికల పై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లలో ఎంట్రీ రిజిస్టర్లు, పాస్ సిస్టమ్, సీసీ కెమెరాలు విధిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఏ చిన్న అనుమానం వచ్చినా లేదా పనిమనిషి అకస్మాత్తుగా కనిపించకుండా పోయినా వెంటనే పోలీసులకు ం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆహార, ఔషధ కల్తీ నియంత్రణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఆహార, ఔషధ కల్తీ నియంత్రణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ విభాగం ఏర్పాటు కానుంది. క్యాన్సర్ కేసులను నియంత్రించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందుకు సంబంధించిన కార్యాచరణ చేపట్టనుంది. నెలకు 4 వేల నమూనాలను విశ్లేషించేలా అధికారులు ప్రణాళికను రూపొందిస్తున్నారు. కేసుల పర్యవేక్షణకు ప్రత్యేక ఠాణా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రస్తుతం మనుగడలో ఉన్న డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (ఔషధ నియంత్రణ యంత్రాంగం), ఫుడ్ సేఫ్టీ వింగ్ (ఎఫ్ఎస్ఎడబ్ల్యూ)లతో పాటు క్షేత్రసాయిలో తనిఖీలు నిర్వహించేందుకు ఈ విభాగాన్ని ఏర్పాటు చేయనున్నారు. మూడు విభాగాలను ఒకే గొడుగు కిందకు తెచ్చేలా : క్యాన్సర్ కేసులను నియంత్రించడమే ప్రధాన లక్ష్యంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం వేర్వేరుగా ఉన్న డీసీఏ, ఎఫ్ఎస్ఈడబ్ల్యూలతో పాటు ఈ ప్రత్యేక టాస్క్?ఫోర్స్?ను కూడా చేర్చి, ఒకే గొడుకు కిందకు తీసుకు వచ్చేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ కొత్త విభాగం పర్యవేక్షణ బాధ్యతల్ని ఐపీఎస్ అవినాశ్ మహంతికి అప్పగించే అవకాశం కనిపిస్తోంది. దీనికి మూడు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను అధికారులు ఇప్పటికే ప్రభుత్వామోదానికి పంపారు. ఇందులో భాగంగా మొత్తం దాదాపు 1500 మంది సిబ్బంది అవసరమని ప్రతిపాదించారు. సిబ్బంది లేక క్షేత్రస్థాయి తనిఖీలు కరవు : ప్రస్తుతం ఔషధ కల్తీ నియంత్రణను నారాయణగూడలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్



(ఐపీఎం) పర్యవేక్షిస్తోంది. ఆహార కల్తీ నమూనాలను పరీక్షించేందుకు నాచారంలో స్టేట్ ఫుడ్ లాబొరేటరీ ఉంది. ఈ రెండింటిలో ప్రస్తుతం 300ల లోపు సిబ్బంది మాత్రమే ఉన్నారు. వాటిల్లోనూ దాదాపు సగం వరకు ఖాళీలుండటంతో క్షేత్రసాయిలో పర్యవేక్షణ నామమాత్రంగా మారింది. మరోవైపు ఈ సిబ్బంది తనిఖీలకు వెళ్లినా, హోటళ్ల నిర్వాహకులు పెద్దగా పట్టించుకున్న దాఖలాలు కూడా కనిపించడంలేదు. దీనికితోడు కొన్ని సందర్భాల్లో సిబ్బందితోనే దురుసుగా ప్రవర్తిస్తున్న ఉదంతాలు చోటు చేసుకుంటున్నాయి. టాస్క్‌ఫోర్స్‌లో పోలీస్ సిబ్బందిని చేర్చేలా : ఆహార కల్తీ నియంత్రణకు క్షేత్రసాయిలో తనిఖీలకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ అవసరమని అధికారులు భావిస్తున్నారు. ఇందులో పోలీస్ శాఖ నుంచి 150 మంది వరకు సిబ్బందిని కేటాయించాలని ప్రతిపాదించారు. గ్రేహౌండ్స్, ఆక్టోపస్, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ నుంచి ఇటీవలే ఉపసంహరించిన సిబ్బందిలో నుంచి వీరిని కేటాయించే అవకాశం కనిపిస్తోంది. వీరందరినీ క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ విభాగంలో కేటాయించనున్నట్లు తెలుస్తోంది. నమూనాల సేకరణ సమప్రస్తుతం 300ల లోపు సిబ్బంది మాత్రమేయంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్, ఫుడ్ ఇన్?స్పెక్టర్‌తో పాటు పోలీస్ సిబ్బంది ఉండేలా తనిఖీల బృందాలను ఏర్పాటు చేయనున్నారు. అధికారికంగానే 1.25 లక్షల ఆహార శాలలు : హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధితో కూడిన క్యూర్ ప్రాంతంలో దాదాపు కోటి వరకు జనాభా ఉండటంతో ప్రస్తుతం ఈ ప్రాంతంపైనే కొత్త విభాగం దృష్టి సారించనుంది. ఈ పరిధిలోనే అధికారికంగా 1.25 లక్షల వరకు రిజిస్టర్డ్ ఆహారశాలలున్నాయి. చిన్నా చితక ఫుడ్‌కోర్టుల నుంచి మొదలుకొని పెద్ద హోటళ్ల వరకు ప్రస్తుతమున్న ఆహారశాలల్లో ఇది నాలుగోవంతు పెద్దహోటళ్లలో పరిస్థితి కొంతవరకు బాగానే ఉన్నా, వీధి వ్యాపారులు నిర్వహించే ఆహారశాలలతో పాటు చిన్న హోటళ్లలో పరిస్థితి దయనీయంగా ఉన్నట్లు గుర్తించారు. 100 రోజుల్లో 102 టన్నుల కల్తీ ఆహారం సీజ్ : చాలా వరకు వీధి, చిన్న హోటళ్లలో జంతు కళేబరాలతో తయారు చేసిన కొవ్వులు, నూనెలతో పాటు కల్తీ పాలు, పనీర్‌ను విస్తృతంగా వినియోగిస్తున్నట్లు ఇటీవలి కాలంలో హెచ్ ఫాస్ట్ బృందాల తనిఖీల్లో తరచూ బయటపడుతోంది. ఈ బృందాలు కేవలం 100 రోజుల వ్యవధిలోనే ఏకంగా 122 టన్నుల కల్తీ ఆహారపదార్థాల్ని జప్తు చేసి, 185 మంది నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. కేసుల వరకైతే నమోదు చేయగలుగుతున్నారు గానీ నమూనా విశ్లేషణ ఫలితాల కోసం మాత్రం వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. నెలకు 4 వేల శాంపిల్స్? పరీక్షించేలా : పూర్వ జీహెచ్‌ఎంసీతోపాటు రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలో సేకరించే ఆహారనమూనాల్ని నాచారం ల్యాబ్‌లోనే విశ్లేషించాల్సి వస్తుండటంతో అక్కడ తీవ్ర ఒత్తిడి ఉంటోంది. ఈ ల్యాబ్లో ప్రస్తుతం నెలకు వెయ్యి వరకు నమూనాలను విశ్లేషించే సామర్థ్యం మాత్రమే ఉంది. దీన్ని 4వేలకు పెంచాలని తాజాగా ప్రతిపాదించారు. మరోవైపు ఔషధ, ఆహార నమూనాల్ని సేకరించడం నుంచి మొదలుకొని విశ్లేషణ వరకు పూర్తి స్థాయిలో పర్యవేక్షణకు నిపుణులైన సిబ్బందితో పాటు వాహనాలు, తనిఖీ పరికరాలు, రసాయనాలు భారీగా అవసరమవుతాయని ప్రతిపాదించారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డికి గుండెపోటు – డాక్టర్లకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోన్

**హైదరాబాద్ :** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హనుమకొండలోని తన నివాసంలో ఈ ఉదయం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు స్థానిక రోహిణి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం సుదర్శన్ రెడ్డి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ నేతలు వరంగల్ బయల్దేరారు. రోహిణి వైద్యులతో మాజీ మంత్రి హరీశ్ రావు ఫోన్?లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వదంతులు అవాస్తవం : పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోగ్య స్థితిని రోహిణి ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. ఆయన ఉదయం గుండెపోటుతో ఆస్పత్రిలో చేరారని, వారు మరణించినట్లు వచ్చిన వదంతులు నిజం కాదన్నారు. గుండెపోటు రావడంతో అస్వస్థతకు గురైనట్లు తెలిపారు. ప్రస్తుతం అన్ని రకాల మెడికల్ టెస్టులు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై బులిటెన్ విడుదల చేస్తామన్నారు.

"ఆయన ఉదయం గుండెపోటుతో ఆస్పత్రిలో చేరారు. వారు మరణించినట్లు వచ్చిన వదంతులు సత్యం కాదు. గుండెపోటు రావడంతో అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం అన్ని రకాల మెడికల్ టెస్టులు చేస్తున్నాం. అనంతరం సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై



బులిటెన్ విడుదల చేస్తాం" –డాక్టర్ సుధాకర్ రెడ్డి, రోహిణి ఆసుపత్రి సూపరింటిండెంట్హైదరాబాద్?కు తరలింపు : మెరుగైన వైద్యం కోసం హనుమకొండ నుంచి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి పెద్ది సుదర్శన్‌రెడ్డిని తరలిస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఆయనకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసింది. సుదర్శన్‌రెడ్డి అంబులెన్స్ వెంటే మాజీమంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు హైదరాబాద్‌కు బయల్దేరారు .సుదర్శన్ రెడ్డి ఆరోగ్యంపై కేసీఆర్ ఆరా : మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోగ్యంపై బీఆర్?ఎస్? అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆరా తీశారు. ఆయన వెంటే ఉండి అత్యుత్తమ చికిత్స అందేలా చూడాలిని కేటీఆర్‌ను ఆదేశించారు. ఉదయం నుంచి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోగ్యం గురించి ఎప్పటికప్పుడు కేసీఆర్ వాకబు చేస్తున్నారు. సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు, పార్టీ నేతలు కేటీఆర్, హరీశ్? రావు, వినోద్ రావు జిల్లా నేతలతో కేసీఆర్ ఎప్పటికప్పుడు మాట్లాడుతూ అప్రమత్తం చేస్తున్నారు. సుదర్శన్ రెడ్డికి మెరుగైన చికిత్స అందేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆరోగ్య సమాచారాన్ని, మెరుగైన చికిత్స కోసం వారు చేస్తున్న ప్రయత్నాలను డాక్టర్లు కేసీఆర్?కు వివరించారు. ప్రస్తుతం పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యం పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. వైద్యురాలిని ప్రశంసించిన హరీశ్?రావు : పెద్ది సుదర్శన్ ప్రాణాలు కాపాడేందుకు కృషి చేసిన డాక్టర్ మమతకు మాజీమంత్రి హరీశ్ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పెద్దికి పలుమార్లు సీపీఆర్ చేసి గుండె లయ సరిచేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ మమత లాంటి వారు వైద్య వృత్తి ఉన్నతమైనదనడానికి నిదర్శనం అని హరీశ్?రావు అన్నారు. అలాంటి డాక్టర్లు భూమిపై ఉన్న దేవళ్లతో సమానం అని కీర్తించారు. పెద్ది సుదర్శన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం గ్రీన్ ఛానెల్ ఏర్పాటు : మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్? ఆసుపత్రి ప్రాంగణంలో బీఆర్?ఎస్ కార్యకర్తలతో మాట్లాడుతూ సుదర్శన్? రెడ్డి అన్నింటిని అధిగమించి ప్రాణపాయం నువినోద్ కుమార్? ఆసుపత్రి ప్రాంగణంలో ంచి బయటపడ్డారని తెలిపారు. మెరుగైన చికిత్స కోసం డాక్టర్ల పర్యవేక్షణలో హైదరాబాద్ తీసుకెళ్తున్నట్లు చెప్పారు. దీనికోసం ప్రభుత్వం గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసిందని చెప్పారు. దీనికి సుదర్శన్ రెడ్డి అభిమానులు, బీఆర్?ఎస్? కార్యకర్తలు సహకరించాలని కోరారు. ప్రస్తుతం ఆయనను అంబులెన్సులో హైదరాబాద్?కు తరలిస్తున్నారు. అంబులెన్సు వెంట కేటీఆర్?, హరీశ్?రావులు ఉన్నారు.

# విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం



**హైదరాబాద్, జులై 26:** నీట్ పరీక్ష అంశంపై కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని బీజేపీ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, ఆప్ విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందా లనే ప్రయత్నం చేస్తున్నాయని ఎంపీ డీకే అరుణ అన్నారు. నీట్ పరీక్ష పేరుతో కొందరు ఉద్దేశపూర్వకంగా దేశంలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. గతంలో ఎన్నడూ పేపర్ లీక్ జరగనట్లు ఇప్పుడు వ్యవహరిస్తూ రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేందుకు కుట్రపూరితంగా ఈ అంశాన్ని రాజకీయ రంగంలోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. దేశాన్ని అస్థిరపరిచే లక్ష్యంతోనే ఈ ప్రచారం సాగుతోందని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా డీకే ఆరుణ మాట్లాడుతూ.. 'కేంద్రం తలుచుకుంటే రేవంత్ ఒక్కరోజు సీఎం కుర్చీలో ఉండరు. కాంగ్రెస్ రెండున్నరేళ్ల అవినీతి చిట్టా మా దగ్గర ఉంది. అమాయక విద్యార్థులను రెచ్చగొట్టి పబ్బం గడపటం రాహుల్‌కు అలవాటు. కేంద్రం సహకారం లేకుండా.. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క అడుగు ముందుకు వేయలేదు. విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రధాని నిర్ణయం తీసుకున్నారు. ఊళ్లో పెళ్లికి కుక్కల హడావిడిలా రేవంత్ వ్యవహారశైలి ఉంది. జంతర్ మంతర్ దగ్గర ఏం జరిగిందో.. ఎవరు చేయించారో తెలుసు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రూప్–1 ప్రశ్నాపత్రం లీకైనప్పుడు అప్పటి బాధ్యులు ఎందుకు రాజీనామా చేయలేదు. గతంలో జరిగిన పేపర్ లీకేజీల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు. అమాయక విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం పొందడం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి అలవాటైంది. నల్ల దుస్తులు ధరించి గేట్ల ముందు నిలబడటం తప్ప రాహుల్ గాంధీ దేశానికి, విద్యార్థులకు చేసిన మేలు ఏమిటి' అని అన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..